# రాజకీయ లబ్ధి కోసమే బీఆర్ఎస్ ధర్నాలు

## - కాంగ్రెస్ నేత పరికపల్లి శ్రీనివాస్

ప్రజా స్వేచ్ఛ-/ఖమ్మంటౌన్/



రాజకీయ లబ్ధి కోసమే బీఆర్ఎస్ నాయకులు ధర్నాలు చేస్తున్నారని కాంగ్రెస్ జిల్లా నాయకులు పరికపల్లి శ్రీనివాస్ అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం రైతులకు 2 లక్షల రూపాయల రుణమాఫీ హామీ నెరవేర్చడంతో బీఆర్ఎస్ నాయకులు జీర్ణించుకోలేక అసూయతో రాజకీయ లబ్ధి కోసం ధర్నాలు చేస్తున్నారని కాంగ్రెస్ జిల్లా నాయకులు పరికపల్లి శ్రీనివాస్ తెలిపారు. పది సంవత్సరాలు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం కనీసం 50 వేల రూపాయలు అయిన మాఫీ చేసిందా అని ప్రశ్నించారు. ఎన్నికల ముందు హడావుడి చేసి అనుమతులు లేని పనులకు కేవలం పేపర్ల ప్రకటనలు ఇచ్చుకొని ఎన్నికల్లో లబ్ధి పొందాలని చూశారని ప్రజలు బుద్ధి చెప్పిన బీఆర్ఎస్ నాయకుల తీరు మారలేదని అన్నారు.. ఆనాటి వైఎస్ రాజశేఖర్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ఏక కాలంలో రుణమాఫీ చేసిందో నేడు రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మ్యానిఫెస్టోలో హామీ ప్రకారం రైతులకు 2 లక్షల రూపాయల హామీ నెరవేర్చిందని సాంకేతిక సమస్యలతో రుణమాఫీ కానీ వారు ఆందోళన చెంది మోసపూరిత బీఆర్ఎస్ పార్టీ నాయకుల మాటలు వింటుంటే హాస్యాస్పదంగా ఉన్నాయన్నారు. అర్హత ఉండి రుణమాఫీ కానీ రైతులు స్థానిక వ్యవసాయ శాఖాధికారి కార్యాలయానికి వెళ్లి దరఖాస్తు అందిచాలని, అర్హులైన ప్రతి రైతుకు చెప్పిన మాట ప్రకారం 2 లక్షల రుణమాఫీ ప్రభుత్వం చేసి తీరుతుందని అన్నారు. ఇప్పటికైనా బీఆర్ఎస్ నాయకులు పిచ్చి ప్రేలాపనలు మానుకోవాలని సూచించారు.

# ఉచిత సేవలు అందిస్తున్న డాక్టర్ విజయ్ కుమార్ గౌడ్ ను సన్మానించిన మోకుదెబ్బ





ప్రజా స్వేచ్ఛ-ఎల్బీనగర్

ఈరోజు హైదరాబాద్ నాగోల్ లోని సుప్రజ హాస్పిటల్ MD డాక్టర్ శిఖ విజయ్ కుమార్ గౌడ్ గారు గత రెండు సంవత్సరాలలో కల్లు గీత వృత్తి నిర్వహిస్తూ తాటి చెట్ల పైనుండి పడి ప్రమాధాలకు గురై తీవ్ర గాయల పాలైన వారికి ఇప్పటి వరకు 84 మంది నిరుపేద గీత కార్మికులకు ఉచిత వైద్యంతో పాటు మందులు ఉచితంగా అందించిన డాక్టర్ శిఖ విజయ్ కుమార్ గౌడ్ గారిని గౌడజన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ రాష్ట్ర కమిటీ ద్వార ఆత్మీయ సన్మానం చేయడం జరిగింది సుప్రజ హాస్పటల్ లొ తాటి చెట్టు పైనుండి పడి ఉచిత వైద్యం పొందుతున్న సిద్దిపేట జిల్లా చేర్యాల మండల కేంద్రానికి చెందిన పచ్చిమట్ల నర్సింలు గౌడ్ ను, మలక్ పేట్ యశోద హాస్పిటల్ అనారోగ్యంతో చికిత్స పొందుతున్న మోకుదెబ్బ ఖమ్మం జిల్లా అధ్యక్షులు మంద రామారావు గౌడ్ లను మోకుదెబ్బ రాష్ట్ర కమిటీ పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలొ మోకుదెబ్బ జాతీయ అధ్యక్షులు తెలంగాణ గౌడ సంఘాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ అమరవేణి నర్సాగౌడ్, జాతీయ సెక్రటరీ జనరల్ రాగుల సిద్ధి రాములు గౌడ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కొండాపురం బాలరాజ్ గౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగుల కిరణ్ కుమార్ గౌడ్, కామారెడ్డి జిల్లా అధ్యక్షులు కొండగోని రవీందర్ గౌడ్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు. పైనాయకులు మాట్లాడుతూ శిఖ విజయ్ కుమార్ గౌడ్ గారు నిరుపేద గౌడ కుటుంబంలో పుట్టి తన తండ్రి తాటి చెట్టు పైనుండి పడి తీవ్ర గాయాల పాలైనందున ఇలాంటి పరిస్థితులు పేద గీత కార్మికులు రాకూడదని తాటి చెట్టు పై నుండి పడ్డటువంటి పేదగీత కార్మికులకు ఉచితంగా వైద్యం అందించడంతోపాటు ఆ రోగికి సరిపడే పూర్తి మందులను కూడా ఉచితంగా ఇవ్వడం జరుగుతుంది ఇలాంటి నిస్వార్థంగా పేద గీత కార్మికులకు లక్షలాది రూపాయలు ఖర్చు ఇయ్యేటి విలువైనటువంటి వైద్యాన్ని ఉచితంగా అందిస్తున్నటువంటి డాక్టర్ శిఖ విజయ్ కుమార్ గౌడ్ ను అభినందింస్తున్నాం అన్నారు భవిష్యత్తులో ఇలాంటి వారి సేవలు మారేంతో మంది పేదలకు అందించాలని కోరుతున్నాం వారిని గౌడజన హక్కుల పోరాట సమితి రాష్ట్ర కమిటీ ద్వారా అభినందిస్తూ ఆత్మీయ సన్మానం చేయడం జరిగింది.

# ఓబీసీ న్యాయవాదులరా తెలంగాణ రాష్ట్రంలో, రాష్ట్ర సదస్సును విజయవంతం చేయండి

ప్రజా స్వేచ్ఛ-ఎల్బీనగర్

మన తాతలు అగ్రకులాలకు ఓటు వేయడం వలన మన తండ్రులు నష్టపోయారు, ఉద్యోగాలు రాక ,రాజకీయాలలో అవకాశాలు లేక అనేక రంగాలు మనకు అందనంత దూరంగా ఉండి పోయినాయి, వ్యవసాయ రంగంలో,పారిశ్రామిక రంగంలో,వ్యాపార రంగంలో, విద్యా రంగంలో, వైద్య రంగంలో మీడియా రంగంలో బీసీలు వెనక పడినారు అక్కడొకరు అక్కడొకరు మిణుగురు పురుగుల లాగ ఉండొచ్చు మన తల్లి తండ్రులు అగ్రకులాలకు ఓటు వేయడం వలన మనం నష్ట పోయాము మనం కూడ అగ్ర కులాలకు ఓటు వేస్తే మన పిల్లల భవిషత్ నాశనం అవుతుంది మన పిల్లలకు రాజకీయ అవకాశాలు రావు, ఉద్యోగాలు రావు ధనం సంపాదించ లేరు పరిశ్రమలు విద్యా సంస్థలు వైద్య సంస్థలు స్థాపించ లేరు అన్ని రాజకీయ పార్టీలలో అగ్రకులాల వారే దొంగల మూటాలుగా ఏర్పడినారు వారే అన్నీ పార్టీలలోకి మారుతారు వీరి ఫైటింగ్ లు అన్ని కూడ WWW ఫైటింగ్ లాంటివి WWW ఫైటింగ్ లో ఎవ్వరికి దెబ్బలు తాకవు, ఇప్పుడు హైడ్రా FTL లో ఉన్న భవనాలు కూల్చు చున్నది కదా ముందు ముందు డ్రామా తెలుస్తుంది బడా బాబులవి కూలవు G.O .111 లో ఉన్న నిర్మాణాలు కూడా కూల్చాలి రూల్ ప్రకారం,అవి కూడా బడా బాబులవి అగ్రకులాల వారివి కూల్చరు రాహుల్ గాంధీ పార్ల మెంట్ లో బీసీల రిజర్వేషన్ ల గురించి మాట్లాడుతారు, బీసీల జనాభా లెక్కల ప్రకారం బీసీలకు ఎంఎల్ఏ, ఎంపి,సీట్లు ఇప్పింఛ లేదు, కనీసం కార్పొరేషన్ సీట్లు సగం ఇప్పించ లేదు, స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడ బీసీలకు రిజర్వేషన్లు ఇవ్వడం కూడ జరగదు, ఈ వ్యవహారం ఎలాంటిది అంటే కొత్త పెళ్లి జంటకు అరుంధతి నక్షత్రం చూపిస్తారు కదా, అరుంధతి నక్షత్రం కనిపించదు కానీ కొత్త పెళ్లి జంట మొక్కుతుంది మనము అంతే, జాగ్రత్త అగ్ర కులాలకు ఓటు వేసే వాడు వెహించే వాడు బీసీ ద్రోహి , తెలివి లేని దరిద్రుడు,ప్రమాద కా కేవలం బీసీలకు మాత్రమే ఓటు వేయాలి, ఎన్నికలప్పుడు డబ్బు ఇస్తే తీసుకోండి కానీ ఓటు మాత్రం బీసీలకు మాత్రమే వేయాలి బీసీల ఓట్లు పడకుంటే, రేవంత్ రెడ్డి, కేసీఆర్,చంద్ర బాబు వార్డు మెంబర్ లు గా కూడ గెలవరు, మన ఓట్లతో గెలిచి మనను పీడించే కీచకులు ...
నారగొని ప్రవీణ్ కుమార్

**-25-08-2024 న హైదరాబాద్ లో జరిగే ఓబీసీ న్యాయవాదుల తెలంగాణ రాష్ట్రస్థాయి సదస్సును విజయవంతం చేద్దాం**

**-వెనుకబడిన తరగతుల ఉద్యమంలో బీసీ న్యాయవాదులు ముందుండాలి**

**- లక్కినేని సత్యనారాయణ, కొత్తగూడెం జిల్లా బార్ అధ్యక్షులు**

కోర్టు ఆవరణలో ఉదయం ఓ బి సి, ILPA వాల్ పోస్టర్ కొత్తగూడెం జిల్లా బార్ అధ్యక్షులు లక్కినేని సత్యనారాయణ ఆవిష్కరించారు. అనంతరం వారు కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ ప్రసంగిస్తూ స్వతంత్రం సిద్ధించి ఇన్ని సంవత్సరాలు గడిచిన మండల కమిషన్ నివేదిక సమర్పించి 40 ఏళ్ళు దాటిన వెనుకబడిన తరగతుల బీసీలకు న్యాయం జరగకపోగా అన్యాయం జరుగుతూనే ఉందని , "ఓబీసీ సమస్యల"పై 'ఓబీసీ న్యాయవాదుల' సెన్సిటైజ్ చేసి 'ఓబీసీ ఉద్యమం'లో, "విశాల బహుజన ఉద్యమం"లో భాగస్వాముల చేయడానికి ILPA (Indian Legal Professionals Association ) ఓబీసీ న్యాయవాదుల తెలంగాణ రాష్ట్ర స్థాయి సదస్సును 25-08-2024న JNFAU (Jawaharlal Nehru Fine Arts University) at Masab Tank, Hyderabad ఆడిటోరియమ్ లో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 7 గంటల వరకు మొత్తం 5 సెషన్స్ గా నిర్వహిస్తుంది. ఈ సదస్సుకు ముఖ్య అతిధులుగా తెలంగాణ రాష్ట్ర రావాణా బీసీ సంక్షేమ శాఖల మంత్రివర్యులు శ్రీ పొన్నం ప్రభాకర్ గారు, విశిష్ట అతిధులుగా తెలంగాణ హైకోర్ట్ న్యాయమూర్తి శ్రీమతి జస్టిస్ నందగారు, తెలంగాణ బి.సి. కమీషన్ ఛైర్మన్ శ్రీ వకుళాభరణం క్రిష్ణమోహన్ రావుగారు, ఇతర అతిధులుగా తెలంగాణ రాష్ట్ర మాజీ అడ్వకేట్ జనరల్ శ్రీ బి.ఎస్. ప్రసాద్ గారు, తెలంగాణ రాష్ట్ బార్ కౌన్సిల్ మెంబర్స్ శ్రీ బి. శంకర్ గారు, శ్రీ చలకాని వెంకట్ యాదవ్ గారు, ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ బార్ అసోసియేషన్స్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ టి. జీవన్ కుమార్, ప్రముఖ సామాజిక హక్కుల న్యాయవాది శ్రీ రాపోల్ భాస్కర్, ILPA TS అధ్యక్షులు శ్రీ పొన్నం విజయదేవరాజు గౌడ్ లు తమ సందేశాలని ఇవ్వడానికి సమ్మతించారు. ఈ ప్రారంభ సమావేశానికి ILPA TS ఉపాధ్యక్షులు శ్రీ పూస మల్లేష్ అధ్యక్షత వహిస్తారు. అలాగే ఓబీసి కుల జనగణన జరపకుండా గత 75 సంవతసరాలుగా పాలక అగ్రవర్ణ, అగ్రకుల ప్రభుత్వాలు ఏవిధంగా ఓబీసీ సమాజాన్ని మభ్యపెడుతున్నాయో, కుల జనగణనకు ఓబీసీల అభవృద్ధికి ఎలాంటి అంతస్సంబంధం ఉందో, వాటి సాధనకు ఓబీసీ న్యాయవాదులు



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి, కాంగ్రెస్ నాయకుడు

నిరనిర్వహించాల్సిన చారిత్రాత్మక పాత్రపై తెలంగాణ రాష్ట్ర బీసీ కమీషన్ ఛైర్మన్ శ్రీ వకుళాభరణం క్రిష్ణమోహన్ రావు గారు ప్రసంగిస్తారు. రెండవ సెషన్ లో గత 75 సంవత్సరాలుగా ఓబీసీలకు రాజ్యాంగంలో ఆర్టికల్ 340 ప్రకారం వారి జనాభా దామాషా ప్రకారం రిప్రజెంటేషన్ ఇవ్వాలని చెప్పినప్పటికీ అది అమలుకాకుండా చేయడానికి అగ్రవర్ణ పాలకవర్గాల పలు కుట్రలను పన్నుతున్నా ఉన్నత న్యాయస్థానాలైన సుప్రీంకోర్టు, పలు రాష్ట్రాల హైకోర్టులు ఆ ఆర్టికల్ అమలుకు చొరవ చూపకుండా, అగ్రవర్ణ పాలక వర్గాల, కులాలకు వంతపాడే వైఖరికి కారణం కానిస్టిట్యూషనల్ కోర్టులైన సుప్రీంకోర్టు, హైకోర్టులలో ఓబీసీలకు చెందిన న్యాయమూర్తులు(జడ్జీలు) ఓబీసీ జనాభా దమాషా పక్కన పెడితే కనీస ప్రాతినిధ్యం కూడా లేకపోవడమే అందుకు కారణమని, న్యాయవ్యవస్థ అగ్రవర్ణ, అగ్రకుల స్వభావాన్ని ఆచరణలో చూపడమే అందుకు కారణమని, అందువల్ల ఓబీసీల న్యాయమైన వాటా అన్ని రంగాలలో సాధ్యం కావాలంటే కీలమైన జ్యుడీషియరీలో ఓబీసీలకు తమ జనాభా దమాషా మేరకు వాటా రావాల్సిన ఆవశ్యకతపై కర్ణాటక రాష్ట్రానికి చెందిన సీనియర్ న్యాయవాది, హక్కుల కార్యకర్త శ్రీ బాలన్ గారు సవివరంగా ప్రసంగిస్తారు. అనంతరం జరిగే మూడవ సెషన్ లో కేంద్ర ప్రభుత్వం ఇటీవలి కాలంలో తెచ్చిన మహిళా రిజర్వేషన్ చట్టంలో ఓబీసీ మహిళలకు వారి జనాభా దామాషా ప్రకారం ప్రత్యేక వాటాను కోటాలో కోటాగా ఏర్పాటు చేయకపోవడం మూలంగా ఆ చట్టం ఏ విధంగా తిరిగి అగ్రవర్ణ, అగ్రకుల పాలక వర్గాలకు ఉపయోగ పడుతుందో వివరించడమేకాక, ఆ చట్టంలో ఓబీసీ మహిళల వాటాకై సవరణకై దేశ వ్యాపిత ఆందోళనకు ఓబీసీ సమాజం సిద్ధంకావాల్సిన ఆవశ్యకథపై వారు గణాంకాలతో సహా పలు మహారాష్ట్ర పణేకు చెందిన సీనియర్ న్యాయవాది, మూల్నివాసీ మహిళాసంఘ్ నాయకురాలు శ్రీమతి వాసంతీ నలవాడే గారు వివరిస్తారు. తదుపరి నాలుగవ సెషన్ లో బహుజన నాయకులు, ఊస్మానియా యూనివర్శిటీ ప్రొఫసర్ శ్రీ సింహాద్రి గారు గత 75 సంవత్సరాలుగా పాలక అగ్రవర్ణాలు, అగ్రకులాలు అన్ని రాజకీయ పార్టీలలో ఓబీసీలకు వారి జనాభా దామాషా ప్రకారం రాజకీయ ప్రాతినిధ్యం అందకుండా ఎలా చేస్తున్నారో, జనాభా దామాషా ప్రకారం ఓబీసీలకు అన్ని రాజకీయ పార్టీలలో, వేదికలలో రాజకీయ ప్రతినిధ్యం లేకపోవడం మూలంగా ఓబీసీ సమాజం ఎలా అన్ని రంగాలలో నష్టపోతూ వస్తుందో, పాలక వర్గాలు ఓబీసీలను కేవలం తమ రాజకీయ ఎదుగుదలకు ఓటర్లుగా, పావులుగా వాడుకోవడమే కానీ, ఓబీసీలు స్వతంత్ర రాజకీయ శక్తిగా ఎదగకుండా ఎలా అడ్డుకుంటున్నారో, అలాగే ఓబీసీలు తమ న్యాయమైన వాటా సాధనకై స్వతంత్ర రాజకీయ నిర్మాణం చేసుకోవాల్సిన ఆవశ్యకథపై సవివరంగా ప్రసంగిస్తారు. అనంతరం ఈ సదస్సు పలు తీర్మాణాలను సభా వేధికపై ప్రకటిస్తుంది. అనంతరం ముగింపు సెషన్ లో ILPA జాతీయ నాయకులు ఓబీసీ సమాజం తమ న్యాయమైన వాటాను తన జనాభా దమాషా ప్రకారం సాధించుకోవడానికి ఓబీసీ న్యాయవాదుల పాత్రపై, అలాగే ఓబీసీలు తమ హక్కుల సాధనకు బహుజనులైన SC, ST, Converted Religious Minorities తో చేతులు కలిపి ముందుకు సాగుతూ బహుజనోద్యమాన్ని బలోపేతం చేయడం ద్వారానే బహుజనులందరూ తమతమ న్యాయమైన వాటాను సాధించుకంటారని, ఆ దిశగా ఓబీసీ న్యాయవాదుల, ఓబీసీ సమాజం అడుగులు వేయాల్సిన ఆవశ్యకథపై ప్రసంగిస్తారు. సదస్సును విజయవంతం చేయడానికి తెలంగాణ అన్ని జిల్లాలనుండి ఓబీసీ న్యాయవాదులు, ఓబీసీ న్యాయవాదుల న్యాయమైన పోరాటానికి మద్ధతుగా సంఘీభావం తెలియజేస్తూ మిగతా సెక్షన్ల బహుజన న్యాయవాదులు పెద్ద ఎత్తున స్వచ్ఛందంగా కదిలి వచ్చి సదస్సును విజయవంతం చేయాల్సిందిగా ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్, జూనియర్ న్యాయవాదులు సింగు ఉపేందర్, జె .గోపికృష్ణ , విజయ్ భాస్కర్ రెడ్డి, పెసరమిల్లి నాగేశ్వరరావు, స్పోర్ట్స్ సెక్రటరీ ధూళిపాల రవి , నరసింహోజు నరసింహ చారి, సంజీవరావు, లక్కినేని వెంకట దుర్గారావు , టి నరేంద్రబాబు , సంకు బాపన అనుదీప్ , ఉప్పు శెట్టి సునీల్ , దొడ్డ సమంత్, వడ్లకొండ హరి , మారపాక రమేష్ కుమార్, సక రామకృష్ణ, నందా గురుమూర్తి, ఖాదర్, ఉప్పు అరుణ్ నాయుడు , ధరావత్ రాధాకృష్ణ, కనకం చిన్నికృష్ణ , మధుకర్, సలీం మియా , అంకం మల్లేష్ , పడి సిరి శ్రీనివాస్ , శ్రీరాముల రవి, కృష్ణ ప్రసాద్, యాసా యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జ్ బిసి హక్కుల కోసము ప్రతి ఒక్కరూ ఉద్యోగులు నిరుద్యోగులు అధికారులు అనది అధికారులు అందరూ కలిసి పోరాటం చేసి ఈ బీసీలకు స్వతంత్రం తెచ్చుకుంటాం మా తెలంగాణలో బీసీ రాజ్యము తేలుదాం బీసీలను ఐక్యతను చేసి మన బీసీ రాజ్యం తెచ్చుకుందాం మన తెలంగాణ లో బీసీ రాజ్యం రావాలని బీసీలు అధికారంలో రావాలని బీసీలు చైతన్యవంతులు కావాలని పై రాజ్యా అధికారం చేర్చించుకున్న నాడే బీసీలకు న్యాయం జరుగుతుందని తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి ఒక ప్రకటనలో తెలిపారు

